మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి జగన్


చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ


గోరంట్ల: పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు


హిందూపురం: మెగా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్


హిందూపురం: సమావేశానికి హాజరైన డ్వాక్రా మహిళలు

- మాయ మాటలతో టీడీపీ ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తోంది
- ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: 'మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది.. జగనన్న మహిళా పక్షపాతి' అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. ప్రతిపక్ష టీడీపీ నాయకులు వచ్చే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడానికి మాయ మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాయమాటలను నమ్మొద్దని కోరారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మూడోవిడత ఆసరా సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు చంద్రబాబు మహిళా సంఘాలు తీసుకొన్న రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత మహిళలను మోసం చేశారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మహిళా సంఘాలు తీసుకొన్న రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తూ మాట నిలబెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల చంద్రబాబు తనయుడు లోకేష్ జిల్లాలో పాదయాత్ర చేసిన సందర్భంలో మహిళలను సీఎం జగన్ మోసం చేశారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు చంద్రబాబు ఆచరణకు సాధ్యం కాని ఆరు వందలకు పైగా హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. అయితే వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత పేదల అభ్యున్నతే ధ్యేయంగా నవరత్న పథకాలు తీసుకొచ్చారన్నారు. జగనన్నను అందరూ ఆశీర్వదించాలన్నారు. అనంతరం ఆసరా మెగా చెక్కును మహిళా సంఘాల ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మనరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు బాషా, సర్పంచ్ సరోజాబాయి, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్‌సాహెబ్, మాజీ పట్టణ కన్వీనర్ మేదర శంకర, మండల సమాఖ్యా అధ్యక్షురాలు ఆశీర్వదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాబును మరోసారి నమ్మొద్దు

- ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

లేపాక్షి (చిలమత్తూరు): రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా ఉండాలని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన చిలమత్తూరులోని చైతన్య మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణంలో గ్రామ సర్పంచ్ సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన వైఎస్సార్ ఆసరా సంబరాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులుగా చేయాలని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తూ ఆసరా, చేయూత, సున్నావడ్డీ లాంటి పథకాలు ఇచ్చి మహిళాభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు మహిళలకు రుణాలు మాఫీ చేస్తామని మోసం చేసి డ్వాక్రా సంఘాలను అప్పుల ఊబిలోకి నెట్టేశారని గుర్తు చేశారు. మరోసారి చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మొద్దని సూచించారు. జగనన్నకు అందరం అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. వెలుగు ఏరియా కోఆర్డినేటర్ రామిరెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 961 డ్వాక్రా సంఘాలకు గాను 9161 మహిళా సభ్యులకు మూడు విడుతల్లో రూ. 21.90 కోట్లు వైఎస్సార్ ఆసరా కింద జమ చేశామన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, రాజారెడ్డి, నాగరాజు మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. అమ్మఒడి, విద్యాదీవెనా, విద్యాకానుక, ఆసరా, చేయూత వంటి పథకాలతో మహిళలకు ఎంతో చేయూతనిచ్చారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు అనుషా, కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అంజలీదేవి, ఎంపీటీసీ సభ్యులు జగన్‌మోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, సుధాకర్, సర్పంచులు తిరుమలేష్, మురళీ, శంకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జబీవుల్లా, చైతన్య మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జలజమ్మ, కార్యదర్శి సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఆసరా సంబరాలు

పెనుకొండ: పట్టణంలోని మార్కెట్‌యార్డ్ ఆవరణంలో పెనుకొండ మండల డ్వాక్రా సంఘాల మహిళలతో గురువారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివశంకరప్ప, ఐకేపీ సీసీ రవీంద్రారెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరవుతారని పేర్కొన్నారు.

అమరాపురం: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ మునిస్వామి ఏపీఎం తిప్పన్న తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి అతిథిగా హాజరవుతారన్నారు.

8న రన్‌ఫర్ జీసస్


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకుని ఈ నెల 8న ఉదయం 6 గంటలకు పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఅండ్‌ఐజీ మిషన్ కాంపౌండ్ చర్చ్ సభ్యులు తెలిపారు. బుధవారం స్థానిక చర్చిలో సమావేశం నిర్వహించి పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. పాస్టర్ ఫెలోషిప్స్ అధ్యక్షుడు డేవిడ్, సూర్యప్రకాష్, చర్చ్ పాస్టర్ స్టీఫన్ రాజ్, కార్యదర్శి నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

రొళ్ల: మండలంలోని హెచ్‌.ఎం.పల్లి సమీపంలోని బుధవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. జీజీ హట్టికి చెందిన సిద్దేష్ అగ్రహారం నుంచి రొళ్ల వైపు బయలు దేరారు. రొళ్ల నుంచి కోడి పిల్లలతో వెళ్తున్న ఐచర్ వాహనాన్ని తప్పించబోయి కింద పడ్డారు. గాయపడిన సిద్దేష్‌ను స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం తుమకూరు తరలించారు.

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి

లేపాక్షి: లేపాక్షి పంచాయతీ పరిధిలోని గలిబిపల్లి క్రాస్ వద్ద (కేపీ రోడ్డు) బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ ఆదినారాయణతో పాటు గలిబిపల్లి గ్రామస్తులు బుధవారం నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌ఆర్‌సీ కాంట్రాక్టర్ అక్కడికి చేరుకొని బస్ షెల్టర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామని హామి ఇవ్వగా బస్‌షెల్టర్ పనులు ప్రారంభించే వరకు నిరసన వ్యక్తం చేస్తామని తేల్చి చెప్పారు.

నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు

హిందూపురం టౌన్: వీరశైవ సంఘం నూతన కమిటీ సభ్యులు బుధవారం స్థానిక వాల్మీకి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా వీరభద్రప్ప, గౌరవ అధ్యక్షుడిగా తిప్పేస్వామి, మల్లికార్జున, గౌరవ సలహాదారులుగా కొండూరు మల్లికార్జున, ప్రభుకుమార్, మంజునాథ్, కార్యదర్శిగా ఉమేష్, ఉపాధ్యక్షులుగా చిన్న బసప్ప, లావణ్య, కోశాధికారిగా సంపత్ కుమార్, సహ కార్యదర్శులు శివప్రకాష్, రమేష్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వీరభద్రప్పను మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి అభినందించారు.

జగ్జీవన్‌రాంకు ఘన నివాళి


మడకశిర: జగ్జీవన్‌రాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి


హిందూపురం: జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

సాక్షిబృందం: హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో జగ్జీవన్‌రాం జయంతి వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ, దళిత సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి జగ్జీవన్‌రాం సేవలను కొనియాడారు. మడకశిరలోని ఆర్‌అండ్‌బీ బంగ్లాలో జరిగిన జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొన్నారు. జగ్జీవన్‌రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్‌రాం అంటే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో గౌరవమని తెలిపారు. దేశ ఉప ప్రధానిగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని, దేశానికి ఎన్నో రకాలుగా ఆయన సేవలందించారని పేర్కొన్నారు. జగ్జీవన్‌రాం దేశానికే ఆదర్శప్రాయుడని తెలిపారు. హిందూపురంలోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పాల్గొని బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన యోధుడు జగ్జీవన్‌రాం అని ఎమ్మెల్సీ కొనియాడారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పావగడ: తాలూకాలోని శ్రీరంగపురం తండాకు చెందిన బీమ్లానాయక్ అనే వ్యక్తి ఇంట్లో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ ఘటనలో ఇంట్లోని వస్తువులన్నీ దహనమైనట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో పిల్లలు ఆడుకునేందుకు బయటకు వెళ్లడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించగా.. ఎమ్మెల్యే వెంకటరమణప్ప బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పెనుకొండ రూరల్: రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ముగ్గురు స్వల్పంగా గాయపడిన సంఘటన మండల పరిధిలోని పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి రైల్వేగేటు వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాలమేరకు... కర్నూలు నుంచి ద్విచక్ర వాహనంలో బెంగుళూరుకి తన కుటుంబ సభ్యులతో వెళ్లన్న బసవరాజు వెళ్తున్నారు. అనంతపురానికి చెందిన షాషా బైక్‌పై వెళ్తూ రైల్వేగేటు సమీపంలో స్పీడు బ్రేకర్ల బ్రేకు వేశాడు. అయితే వెనుకగా వచ్చిన బసవరాజు వాహనంతో ఢీ కొన్నారు. ఈ ఘటనలో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మడకశిర: మడకశిర ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ నాగమల్లేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలో 7 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈనెల 12లోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను మడకశిర ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసులో ఇవ్వాలని కోరారు.

ఖాళీ పోస్టుల వివరాలు

చౌటిపల్లి (ఓసీ), మడకశిర-11 (ఎస్టీ), దాసేగౌడనహళ్లి (బీసీ-డీ), నరసింబూది-1 (పీహెచ్), అగ్రహారం (బీసీ-ఈ), అమరాపురం-4 (బీసీ-సీ), హనుమంతనపల్లి (బీసీ-బీ)

చిన్నమంతూరులో వైఎస్సార్ కంటి వెలుగు

రొద్దం: మండల పరిధిలోని చిన్నమంతూరులో బుధవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ చంద్రశేఖర్ తనిఖీ చేశారు. ప్రభుత్వం కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు ఎంపీపీ చెప్పారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

హిందూపురం టౌన్: బీజేపీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 14 నుంచి 30 వరకూ దేశ వ్యాప్తంగా చేపట్టనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నిర్వహిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రచార ఆందోళన కార్యక్రమాలు, పాదయాత్రలు ఆయా నియోజకవర్గాల పరిధిలో చేపడతామన్నారు. మే నెలలో 13, 14, 15వ తేదీల్లో లేపాక్షిలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

దుర్గమ్మదేవికి హారతుల ఉత్సవం

అమరాపురం: మండలంలోని పుల్లికుంట గ్రామంలో వెలసిన దుర్గమ్మదేవికి బుధవారం హారతి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ


అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

లేపాక్షి: మండలంలోని రాజీవ్‌కాలనీలో వెలసిన దొండ మరిగమ్మ దేవాలయ నిర్మాణం కోసం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బుధవారం భూమి పూజ చేశారు. దేవాలయ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఘనంగా మారెమ్మ జాతర

హిందూపురం: పట్టణ శివారులో కొల్లకుంట మారెమ్మదేవి జాతర బుధవారం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు జ్యోతులను తలపై ఎత్తుకుని పురవీధుల గుండా ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇసుక రీచ్ వద్ద ఆందోళన

పరిగి: మండల కేంద్రంలోని జయమంగళీ నది వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ దగ్గర బుధవారం ఇసుక తరలింపును టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. మొత్తం 40 మందిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ నరేంద్ర తెలిపారు.

అరుణాచలం బయలుదేరిన ప్రత్యేక బస్సు

హిందూపురం: స్థానిక ఆర్టీసీ డీపో నుంచి అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బుధవారం బయలుదేరింది. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో వద్ద డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూపురం నుంచి బయలుదేరిన బస్సు 6న ఉదయం 3 గంటలకు అరుణాచలం చేరుతుందన్నారు. గిరి ప్రదక్షిణ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి బయలుదేరి శ్రీపురం గోల్డెన్ టెంపుల్, కాణిపాకం శ్రీసిద్ధి వినాయకుని దర్శించుకుని మరుసటి రోజు 4 గంటలకు హిందూపురం చేరుతుందన్నారు.



ఉష్ణోగ్రత సమాచారం
(గరిష్ఠం)

హిందూపురం: 35.0
పెనుకొండ: 38.0
మడకశిర: 35.0

లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఎన్నిక

హిందూపురం టౌన్: స్థానిక విద్యానగర్‌లో వెలసిన లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ నూతన పాలక మండలిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వెంకట రమణారెడ్డి, ఉపాధ్యక్షురాలిగా ముద్దమ్మ, కార్యదర్శిగా శ్రీనివాసరావు, సహ కార్యదర్శిగా భారతి, కోశాధికారిగా శ్రీనివాసులు, డైరెక్టర్లుగా శ్రీనివాసులు, సుబ్బారావు, నాగిరెడ్డి, లక్ష్మీ, ప్రమీళా, సుధాబాయిలను ఎన్నుకున్నారు.


జ్యోతులను మోసుకెళ్తున్న భక్తులు

వైభవంగా జ్యోతుల ఉత్సవం

రొళ్ల: మండలంలోని రత్నగిరిలో వెలసిన కొల్లాపురి మహాలక్ష్మి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వైభవంగా జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బలిజ కులస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

జగనన్నతోనే ఉజ్వల భవిష్యత్తు

- 7 నుంచి నిర్వహించనున్న 'జగనన్నే మా భవిష్యత్తు'ను విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ ఇక్బాల్

పెనుకొండ/గోరంట్ల: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నాం.. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శంకరనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం గోరంట్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో, సాయంత్రం పెనుకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లతో ఆయన విడివిడిగా సమావేశమయ్యారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ 2014లో చంద్రబాబు బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన విషయంతో పాటు ప్రస్తుతం జగనన్న సంక్షేమ పాలనలో అందిస్తున్న పథకాలు, అభివృద్ధికి గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఈ నెల 20 వరకు జరిగే ×జగనన్న మా భవిష్యత్‌₹ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర భవిష్యత్ ఒక్క జగనన్నతోనే సాధ్యమని తెలియజెప్పాలన్నారు. చంద్రబాబును పొరపాటున నమ్మి ఓటేస్తే కోరి కష్టాలు తెచ్చుకున్నట్లేనని వివరించాలని సూచించారు. ప్రజలు సంతృప్తి చెందేలా వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం 8296082960కు ఫోన్ చేసి ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా చూడాలన్నారు. సమావేశంలో పెనుకొండ మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాగలూరు బాబు, టౌన్ కన్వీనర్ నరసింహ, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, ఎంపీపీ గీత, జెడ్పీటీసీ శ్రీరాములు, గోరంట్లలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, బూదిలి సహకార సంఘం అధ్యక్షుడు రఘురామిరెడ్డి, సర్పంచ్ సరోజబాయి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి ఈనెల 7న శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు. శాంత్‌నగర్‌లోని ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీసులో బుధవారం ×జగనన్నే మా భవిష్యత్తు₹ అనే పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వాలు ఆ పార్టీ నాయకులు, ధనికులకే లాభించేటట్లు పాలన సాగించాయన్నారు. ప్రజల్లో విశ్వసనీయత లేకుండా దోచుకో దాచుకో అనే నినాదంతో పాలించాయన్నారు. వైఎస్ జగన్ అధికారంలో వచ్చినప్పటి నుంచి నేటి దాకా లబ్ధిదారులకు మధ్యవర్తులకు అవకాశం లేకుండా ఆఫీసులు, అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి ముగింటకే పథకాలు, సంక్షేమ ఫలాలు అందేలా చూస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తున్న ఏకైక సీఎం జగనేనని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్ ఆయుబ్, నాయకులు పురుషోత్తంరెడ్డి, రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చాందూ, లతీఫ్‌సెట్, డాక్టర్ ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం/పరిగి/సోమందేపల్లి/రొళ్ల/మడకశిరరూరల్: రొద్దం, పరిగి, సోమందేపల్లి, రొళ్ల, మడకశిర రూరల్ ప్రాంతంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో బుధవారం ఆయా ప్రాంతాలకు చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. ఈనెల 7 నుంచి నిర్వహించే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.


పెనుకొండ: పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ


హిందూపురం: కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్

మందు, బిర్యానీ చుట్టే 'యువగళం' యాత్ర


మడకశిరలో విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: టీడీపీ అధినేత చంద్రబాబు తనయుడు లోకేశ్ చేస్తున్న యువగళం పాదయాత్ర మందు, డబ్బు, బిర్యానీ చుట్టే తిరుగుతోందని ఎమ్మెల్యే తిప్పేస్వామి ధ్వజమెత్తారు. లోకేశ్ పాదయాత్రకు జనం కరువయ్యారని విమర్శించారు. బలవంతంగా యువగళం పాదయాత్రకు జనాన్ని తరలిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే బుధవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. లోకేశ్ పాదయాత్రకు ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, నేతలు జనాన్ని తరలించడానికి నానా తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ పాదయాత్రకు స్వచ్ఛందంగా లక్షలాది మంది ప్రజలు తరలివస్తే...లోకేశ్ పాదయాత్రకు బలవంతంగా జనాన్ని తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గంలో ఈనెల 7 నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. పార్టీ శ్రేణులు ఈకార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేయాలని కోరారు. వచ్చే నెలలో రూ. 214.85 కోట్లతో మడకశిర హంద్రీనీవా బైపాస్ కెనాల్ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. త్వరలోనే అమరాపురం, గుడిబండ మండలాలకు కృష్ణా జలాలు వస్తాయని తెలిపారు. అగళి, రొళ్ల మండలాలకు కూడా కృష్ణాజలాలను అందించడానికి రూ.65 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగేంద్ర పాల్గొన్నారు.